జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 28 | జూన్ | 2026 ◆ పేజీలు : 7



# ఏసీబీకి చిక్కిన బాణపురం పంచాయతీ సెక్రటరీ



**ముదిగొండ జూన్ 27 (ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం బాణపురం పంచాయతీ పరిధిలో పంచాయతీ సెక్రెటరీగా పనిచేస్తున్న తమ్మిశెట్టి సురేష్ చిన్న షెడ్ వేస్తుంటే దానికి ఇంటి నెంబర్,బిల్డింగ్ పర్మిషన్ కోసం రైతు వేదిక వద్ద 25వేలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డిఎస్పీ వై.రమేష్ దాడి చేసి పట్టుకున్నారు.



# విద్యారంగానికి సర్కారు పెద్దపీట...

- రూ.2.25 కోట్లతో గురుకుల కళాశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన...
- పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు : మంత్రి పొంగులేటి...
- రూ.6.75 కోట్లతో ఊటవాగు తండా చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ...

**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగర పరిధిలోని దానవాయిగూడెం TGSWRIES బాలికల జూనియర్ కళాశాలలో రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరమత్తుల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రభుత్వ గురుకులాల్లో చదువుకునే పేద కుటుంబాల విద్యార్థులకు అత్యుత్తమ బోధనతో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సాధారణంగా పరిపాలనా అనుమతులు వచ్చినా పనులు ప్రారంభం కావడానికి, పూర్తి కావడానికి ఏళ్ల సమయం పడుతుందని.. కానీ, ఈ కళాశాలలో అధికారులు, ప్రిన్సిపాల్ సమన్వయంతో

మిగతా 2 లో...

# పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించండి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేడే పోలియో చుక్కలు ఐదేళ్ల లోపు వయసున్న చిన్నపిల్లలందరికీ పోలియో చుక్కలను తల్లిదండ్రులు తప్పకుండా వేయించాలని ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ పిలుపునిచ్చారు. రెండు చుక్కలతో సంపూర్ణ రక్షణ: మీ పిల్లల సురక్షిత భవిష్యత్తు కోసం, పక్షవాతం బారిన పడకుండా కాపాడుకోవడానికి ఈ రెండు చుక్కల పోలియో డ్రాప్స్ ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. తప్పనిసరిగా వేయించండి: గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, నేడు జరిగే ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్ల లోపు పిల్లలందరికీ మళ్లీ ఈ చుక్కలు వేయించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పోలియో రహిత సమా జం: ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, దేశం నుండి పోలియోను శాశ్వతంగా నిర్మూలించే ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కోరారు.

# జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ప్రతి 0–5 సంవత్సరాల చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో చుక్కలు వేయించండి
- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 28 నుండి 30,2026 వరకు జిల్లాలో ఇంటెన్సిఫైడ్ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలిపారు.జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న

మిగతా 2 లో...

# చినుకుల సాక్షిగా... ప్రగతి అడుగులు!

- వర్షపు జల్లుల మధ్యే కూసుమంచి మండలంలో రూ. 16.13 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి
- వానాకాలం రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారంగా వంతెనలు. బీటీ రోడ్లు



**పాలేరు ఆర్.సి జూన్27 ప్రజా జ్యోతి** ఆకాశం నుంచి వర్షపు చినుకులు నేలను తాకుతున్నావాతావరణం అనుకూలించకపోయినా లెక్కచేయకుండా, గ్రామీణ రవాణా కష్టాలను తీర్చడమే ధ్యేయంగా ప్రగతి బాట సాగింది. పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో శనివారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఒకవైపు చిరుజల్లులు కురుస్తున్నా వర్షపు చినుకుల సాక్షిగానే దుబ్బతండా, లాల్ సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో రూ. 16.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. వర్షాకాలంలో తండాలు, పల్లె ప్రజలు బురద రోడ్లు, ఉధృతంగా ప్రవహించే వాగుల వల్ల బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోకుండా ఉండేందుకే ఈ పనులను త్వరితగతిన మంజూరు చేయించామని పేర్కొన్నారు. వానలు పడుతున్నా

మిగతా 2 లో...

## జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రతి చిన్నారికి రెండు చుక్కల బైవేలెంట్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం వల్ల 2011 సంవత్సరం నుండి జిల్లాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదని, ఈ విజయాన్ని కొనసాగించేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం కోసం 950 పోలియో బూత్‌లు,30 మొబైల్ బృందాలు, 30 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేయడంతో పాటు 4,375 మంది సిబ్బంది, 108 మంది పర్యవేక్షకులు, 120 వాహనాలు వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.జిల్లాలో సుమారు 1,31,642 మంది 0–5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి అవసరమైన 1,44,000 bOPV డోసులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.నేడు సమీపంలోని పల్స్ పోలియో బూత్‌కు ప్రతి తల్లిదండ్రులు తమ 0–5 సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని, ఆ రోజు బూత్‌కు రాలేని పిల్లలకు జూన్ 29, 30 తేదీలలో ఇంటింటికి వెళ్లే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయబడతాయని తెలిపారు.పిల్లలు ఇప్పటికే అన్ని టీకాలు తీసుకున్నా, ఆరోగ్యంగా ఉన్నా, గతంలో పల్స్ పోలియో చుక్కలు వేయించుకున్నా కూడా ఈసారి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో మందు వేయించాలని డా. డి. రామారావు, డి ఎం హెచ్ ఓ., ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి చిన్నారికి రెండు చుక్కలు – పోలియో రహిత సమాజమే మన లక్ష్యం" అని పేర్కొంటూ,ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## చినుకుల సాక్షిగా... ప్రగతి అడుగులు!

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజల కోసం ప్రగతి పనులు ఆపబోమని, అధికారులు కూడా అంతే వేగంతో నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

**రూ. 16.13 కోట్లతో శంకుస్థాపనలు**

మంత్రి పొంగులేటి తన పర్యటనలో భాగంగా దుబ్బతండా గ్రామంలో జడ్పీ రోడ్డు గైగోల్లపల్లి నుంచి దుబ్బతండా వరకు రూ. 2.10 కోట్ల అంచనా వ్యయంతో, అలాగే జడ్పీ రోడ్డు నుండి కొత్తూరు – ఎర్రగడ్డ తండా మీదుగా దుబ్బతండా వరకు రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లాల్ సింగ్ తండా నుంచి నేరేడువాయి వరకు రూ. 2.03 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, జీళ్ళచెరువు గ్రామంలో జీళ్ళచెరువు మీదుగా కొండాపురం నుంచి మోటాపురం వెళ్ళే ప్రధాన రహదారిపై రూ. 7.50 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన రెండు వంతెనల (బ్రిడ్జిల) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల జిల్లా, నియోజక, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవతా మూర్తి ఇక లేరు.

- శోకసముద్రంలో పేరేపల్లి గ్రామం.



**కారేపల్లి, జూన్ 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామానికి చెందిన బుడిగ శ్రీను (మెడికల్ షాప్ శ్రీను)(45) ఇక లేరు అనే వార్త వినగానే పేరేపల్లి గ్రామవాసులంతా శోకసముద్రంలో మునిగిపోయారు. పేరేపల్లి గ్రామ, మండల ప్రజలకు సుపరిచితుడు మెడికల్ షాప్ శ్రీను శనివారం అనారోగ్యంతో మరణించినాడు.మంచి మనసు, మానవత్వం, సేవాభావం కలిగిన వ్యక్తిగా శ్రీను అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.ఎవరికైనా అత్యవసరంగా మందులు అవసరమైతే, వారి వద్ద డబ్బులు లేకపోయినా పర్వాలేదు ఉన్నప్పుడు ఇవ్వండి అని నమ్మకంతో మందులు అందించి ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచిన గొప్ప మానవతా మూర్తి,ఆయన అందరితో ఆప్యాయంగా కలిసిపోయే స్వభావం, చిరునవ్వుతో పలకరించే తీరు, సహాయం చేయాలనే మనసు కలిగిన శ్రీను కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు అక్కడ చికిత్స పొందుతూ శనివారం మరణించినాడు. శ్రీనుకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

# విద్యారంగానికి సర్కారు పెద్దపీట





(మొదటి పేజీ తరువాయి...)

పనులను వేగవంతం చేయడం అభినందనీయమన్నారు. పాఠశాలను తమ సొంత ఇంటిలా భావించి అభివృద్ధికి శ్రమిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. డైట్, కాస్మెటిక్ ఛార్జీల పెంపుతో అండగా నిలిచాం... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గురుకుల విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం మేర పెంచి పేద తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించామన్నారు. విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని, ఈ గురుకులాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. రాబోయే 15 రోజుల్లో కళాశాల ప్రాంగణం, క్రీడా మైదానాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అదనపు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఊటవాగు తండా వద్ద చెక్‌డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన..**

అనంతరం ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు, తీర్థాల గ్రామాల సమీపంలోని ఊటవాగు తండా వద్ద రూ.6.75 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న చెక్ డామ్ పనులకు మంత్రి పొంగులేటి భూమిపూజ చేశారు. ఈ ప్రాంత రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఆర్ అండ్ బీ ఈఈ బషీర్, కళాశాల ప్రిన్సిపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశం వైపు రైతన్న చూపు...

- సాగుకు బ్రేక్... రైతులకు కన్నీరు... భారీగా పడిపోయిన వర్షపాతం...



**నేలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి:** వర్షాకాలం వచ్చిందంటే రైతుల కళ్ళలో ఆనందం వెలివేస్తుంది. పొలాలు దున్ని విత్తనాలు చల్లి పచ్చని పంటల కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తారు. కానీ ఈ ఏడాది వరుణ దేవుడు కన్నెర చేశాడు.

వానమ్మ వానమ్మ.. వానమ్మా. ఒక్క సారన్నా వచ్చిపోనే వానమ్మా. అని పాడుకునే పరిస్థితులొచ్చాయి రైతన్నలకు పది రోజులుగా వరుణుడు పత్తా లేకపోవడంతో రైతులు ఆకాశం వంక అశతో ఎదురు చూస్తున్నారు. సాధారణంగా జూన్ రెండో వారం నుంచి తొలకరి వర్గాలు కురవాల్సి ఉండగా, ఇప్పటి వరకు వాన జాడ, కానరావడం లేదు. ఈ సమయంలో విస్తారంగా వర్షాలు కుర వాల్సిన చోట ఎండలు మండిపోతుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వాతావరణం వేసవిని తలపిస్తు న్నాయి. సాధారణంగా మే చివరి వారంలో కురిసే వర్షాలపై ఆధారపడి రైతులు దుక్కులు దున్ని విత్తనాలు వేస్తారు. ఈ ఏడాది కూడా మేలో అప్పుడప్పుడు కురిసిన వర్షాలతో దుక్కులు దున్నిన రైతులు వర్షాల కోసం వేచి చూస్తున్నారు. వాసలు కురవకపోవడంతో వానాకాలం సాగు అలస్యం కానుంది. సకాలంలో వర్షాలు కురిస్తే భూమిలో వేడి వెళ్లిపోయి, వంట బాగా పండే అవకాశం ఉంటుంది. ఇప్పటికిప్పుడు వర్షాలు కురిసినా కొద్ది రోజు విత్తనాలు వేసేందుకు పరిస్థితులు అనుకూలించవు. భూమి లోపల వరకు పదన వెళితేనే సాగు చేయవచ్చునని రైతులు చెబుతున్నారు. మండలంలో గతంలో ఈ సమయానికి పత్తి సాగు సగం వరకు పూర్తయ్యేది. దీంతో ఈ సీజన్ లో వర్షాలు లేని కారణంగా ఇంకా విత్తనాలు విత్తనేలేదు. కొందరు రైతులు బావిలోని నీళ్లతో దుక్కులు దున్నీ వేసిన విత్తనాలు ఎప్పుడు మొలకి త్తుతాయోనని రైతులు ఓవైపు, భూమి వంక చూస్తూ మరోవైపు వాసకోసం ఆకాశానికి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## నేడు పోలియో చుక్కలు

- మంగాపురం గ్రామపంచాయతీ నందు



**నెలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని గ్రామాలలో పోలియో రహితంగా తీర్చిదిద్దరంలో భాగంగా ఆదివారం నుంచి పోలియో కార్యక్రమం ప్రారంభించనున్నట్లు గ్రామ సర్పంచ్ అశోక రాణి తెలియజేశారు సందర్భంగా మాట్లాడుతూ ... ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామాలలో నిర్దేశించిన సెంటర్లలో ప్రతి గ్రామం లో ఏర్పాటు చేయబడిన బూతుల ద్వారా 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. పోలియో చుక్కల కార్యక్రమం జరగనున్నదని తెలిపారు. నేటి నుంచి పోలియో చుక్కలు వేయనున్నారు. నేడు వేసుకోలేని పక్షంలో , మంగళవారం రోజున ప్రతి ఇంటికి తిరిగి ఆక్టివిటీలో పిల్లలను కవర్ చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు.

## కూసుమంచిలో ఇంటింటికీ బీజేపీ నాయకులు - ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ



**పాలేరు ఆర్.సీ జూన్27 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల కేంద్రంలోని 192వ పోలింగ్ బూత్ పరిధిలో స్థానిక బీఎల్ఓ గారితో కలిసి భారతీయ జనతా పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి వీరభద్రం, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ నాయక్‌లతో పాటు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించి, ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో తమ హక్కును వినియోగించుకోవాలని నాయకులు కోరారు.

# భూక్యా కమలమ్మకు నివాళులర్పించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాకు చెందిన సిపిఎం నాయకురాలు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మరియు సిపిఎం పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు భూక్యా నాగేశ్వర రావు మాతృమూర్తి భూక్యా కమలమ్మ ఈ నెల 16న మృతి చెందిన విషయం తెలిసిందే.శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి, పాలేరు శాసనసభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కస్నాతండాకు వెళ్లి భూక్యా కమలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మంత్రి మాట్లాడుతూ, "సమాజం కోసం పోరాడే ఇద్దరు కమ్యూనిస్టు నాయకులను అందించిన తల్లిగా భూక్యా కమలమ్మ ఎప్పటికీ గుర్తుండిపోతారు. ప్రజా ఉద్యమాలకు అంకితమైన నాయకులను తీర్చిదిద్దిన ఆమె సేవలు ఆదర్శప్రాయమైనవి" అని కొనియాడారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, గ్రామ సర్పంచ్ బానోతు పాపా నాయక్, ఉపసర్పంచ్, సిపిఎం నాయకులు అవిరేణి నాగరాజు, అవిరేణి గురవయ్య, కమలమ్మ భర్త భూక్యా సామ్యా నాయక్, కుటుంబ సభ్యులు, భూక్యా నాగేశ్వర రావు, భూక్యా విజయ, భూక్యా సైదమ్మ, భూక్యా సృజన, భూక్యా ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## జాన్‌బాద్ తండాలో ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాల కార్యక్రమం విజయవంతం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని జాన్‌బాద్ తండాలో శనివారం తెల్ల పశువులకు (ఆవులు, ఎద్దులు) ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బీమా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మొత్తం 156 తెల్ల పశువులకు ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులను ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని రైతులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ పశు వైద్యాధికారి డాక్టర్ అనంతు హరీష్, ఆరెంపుల జూనియర్ పశు వైద్యాధికారి దోతుల చక్రవర్తి, పశు వైద్య సిబ్బంది రామారావు, సందీప్, శ్రీను, వెంకటేశ్వర్లు, అలీ తదితరులు పాల్గొని టీకాల ప్రక్రియను నిర్వహించారు. అలాగే గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పశు వైద్య అధికారులు సూచించారు.

## పోలీస్ ఉద్యోగాలకు ఏజ్ లిమిట్ పెంచాలి

- బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు డిమాండ్



**నేలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి:** తెలంగాణలో పోలీస్ కొలువు సాధించాలనే నిరుద్యోగుల కలలను వయోపరిమితి పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం చిన్నాభిన్నం చేస్తోందని బీఎస్పీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు అన్నారు. ఎజ్ లిమిట్ 36 ఏండ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాక ముందు జీవో 46ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు పట్టించుకోకుండా నిరుద్యోగు ల జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు. ఒకే పరీక్ష రాసిన అభ్యర్థులకు వేర్వేరు కటాఫ్ లు ఉండటం ఏంటని ప్రశ్నించారు. హైదరాబాద్ కమిషనరేట్లకు ఎక్కువ పోస్టులు కేటాయించడంతో గ్రామీణ జిల్లాల అభ్యర్థులకు 120, 130 మార్కులు వచ్చినా ఉద్యోగాలు రాలేదని ఆరోపించారు. తెలంగాణ లో వెనుకబడిన జిల్లాల యువత కష్టపడి చదివినా అవకాశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరాలకు 5 వేల కానిస్టేబుల్ పోస్టులు సరిపోవని, 20 వేల పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ప్రతి అర్హుడు ఓటు జాబితాలో ఉండాలి... బొంతు సుమలత





**సత్తుపల్లి జూన్27(ప్రజా జ్యోతి)** ప్రతి అర్హుడు ఓటు జాబితాలో ఉండాలని, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత అన్నారు. శనివారం ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై ప్రజలకు 3వ వార్డులో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బూత్ లెవెల్ ఆఫీసర్స్ మీ ఇంటికి వచ్చి, మీకు ఎన్యుమరేషన్ అప్లికేషన్ ఇస్తారని, దానిపై మీ పాస్ ఫోటో అంటించి, ఖాళీలను పూర్తి చేయాలని, అధికారులు జరిపే ప్రత్యేక సమగ్ర సవరణలు ప్రతి ఓటరు సహకరించి మీ ఓటును భద్రపరుచుకోవాలని అన్నారు. మీకు అన్ని విధాల,అనుకూలంగా బూతు లెవెల్ ఆఫీసర్స్ సహాయ సహకారాలు అందిస్తారని, ఓటు ను కచ్చితంగా కాపాడుకోవాలని వార్డు ప్రజలకు వివరించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల కృష్ణయ్య,పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కంభంపాటి కాంతారావు, ఏలూరు రవి,కసిని శ్రీను, వీర అబ్బులు, వనపర్తి కృష్ణ, జొన్నలగడ్డ రాజు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ప్రతీ ఇంటికి వెళ్ళి బొట్టు పెట్టి సభకు పిలవండి



**నేలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి:** ఈ నెల 30 న జగన్నాధపురం లో జరిగే రైతు ఆశీర్వాద సభ ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కోరారు. స్థానిక రైతు వేదిక లో శనివారం పంచాయతీ సర్పంచ్లు, కార్యదర్శులు, గ్రామదీపికలు, వివిధ శాఖల అధికారులతో సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... సీఎం సభ కు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28, 29 న జరిగే 150 స్టాళ్లతో ఎగ్జిబిషన్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలం లోని ఐకేపీ నుంచి 90 బస్సులలో 4,500 వేల మంది మహిళ సంఘల సభ్యులు తరలిరావాలని సూచించారు. విస్తుత ప్రచారం లో భాగంగా 'ప్రతీ ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి సభ కు రావాలని ఆహ్వానించాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఐకేపీ ఏపీయం సురేందర్బాబు, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, మండల వ్యవసాయాధికారి యం.రాధ, పంచాయతీ సర్పంచులు , కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ పంపిణీ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలపరిధిలోనీ వెంకటాపురం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు సత్యసాయి ట్రస్టు, ఆశాజ్యోతి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థులకు శనివారం నోట్ బుక్స్, బ్యాగ్స్,పాడ్స్ గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ బొగ్గులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను కొనియాడుతూ ప్రతినిధులను గ్రామ ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల తెలంగాణ ఉపాధ్యక్షులు దోమలపాడు సుధాకర్ రావు సేవాదళ్ కన్వీనర్ భాస్కర రావు జిల్లా కోఆర్డినేటర్ కోన మోహన్ రావు రైతు సేవ కోఆర్డినేటర్ కుడుముల వెంకటరామిరెడ్డి మధిర సమితి కన్వీనర్ మాటూరు మురళీకృష్ణ హై స్కూల్ హెచ్ఎం రత్నమ్మ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి ఎర్రుపాలెం మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ బూసుపల్లి వెంకటరెడ్డి గ్రామ పెద్దలు వేముల వెంకటేశ్వరరావు హై స్కూల్ స్టాఫ్ కరీముల్లా, పద్మ శేషగిరి , రాజు నాగరాజు జై వి శ్యాం ప్రసాద్ , పి ఈ టి గోపిరెడ్డి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం సభ కు యువత తరలిరావాలి

- యువజన కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్



**నేలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి:** ఈ నెల 30 న జగన్నాధపురంలో జరిగే రైతు ఆశ్వీరాధ సభ కు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని యువజన కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...చింతకాని మండలం లోని జగన్నాధపురం వద్ద జరిగే సభ కు సీఎం రేవంత్రెడ్డి హాజరవుతున్నారని అన్నారు. యువత ప్రతీ గ్రామం నుంచి సభకు రావటంతో పాటు వాలంటీర్ గా పని చేయాలని సూచించారు. జిల్లాలో మంత్రుల సమక్షంలో జరిగే సభ కు కనీసం 2.50 లక్షల మంది రానున్నారని తెలిపారు. సభ విజయవంతం కోసం గ్రామాలలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ లు నిర్వహించాలని సూచించారు. పాలేరు డివిజన్. లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో యువజన కాంగ్రెస్సత్తా చాటాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత యువత కు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. అదే విధంగా 28,29 తేదిలలో జరిగే వ్యవసాయ స్టాల్స్ ఎగ్జిబిషన్ ను విజయవంతం చేసేందుకు రైతులను తరలించాల్సిన బాధ్యత యువత తీసుకోవాలని సూచించారు.

## చెన్నూరులో ఎస్ ఐ ఆర్–2026 పరిశీలించిన సబ్-కలెక్టర్

**కల్లూరు, జూన్ 27 :** ప్రజా జ్యోతి కల్లూరు మండలంలోని చెన్నూరు మరియు యజ్ఞ నారాయణపురం గ్రామల పరిధిలోని పోలింగ్ స్టేషన్లు 70, 73, 74లో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR–2026) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని కల్లూరు సబ్ –కలెక్టర్ అజయ్ యాదవ్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంపిణీ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు సూచించారు. ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీలు శ్రీనివాసరావు, ఉపేందర్, సూపర్వైజర్ల గోపాలరావు, ఎండి డబ్ల్యు కిరణ్ ప్రభుత్వ అధికారుల సిబ్బంది పాల్గొన్నారు



# ఓటర్ సవరణ కార్యక్రమం ను పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**కారేపల్లి, జూన్ 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలో శనివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పలు కార్యక్రమాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సింగరేణి,భాగ్యనగర్ తండా లో ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా బిఎల్ఓ లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు ఉండే విదంగా చర్యలు తీసుకోవలసిందిగా వారికి , సర్పంచ్లకు నాయకులకు సూచించారు. ఈ




కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎమ్మార్వో వి. వెంకటేశ్వర్లు,సింగరేణి సర్పం చ్ మేదర వీర ప్రతాప్, సర్పంచ్ బానో తు హీరాలాల్,పంచాయతీ కార్యదర్శి పి అనిల్ కుమార్, జిపిఓ బంపర్ ,సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర రాంబాబు, జిల్లా నాయకులు పగడాల మంజుల, గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్, సూర్య తండా సర్పంచ్ బానోత్ రాందాస్, కడియాల సుధాకర్, ఎండి యాకూబ్, ఎస్ కే షఫీ, గుగులోతు భీముడు,భగవాన్ దాస్, సుధాకర్, గుగులోతు నాగవేణి పాల్గొన్నారు.

## మంచిగా చదివి ప్రయోజకులు కావాలి కౌన్సిలర్లు



**కల్లూరు, జూన్ 27: ప్రజా జ్యోతి** పాఠశాల విద్యార్థులు మంచిగా చదివి ప్రయోజకులు కావాలని మున్సిపల్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, కనపర్తి శ్యామల కోరారు. శనివారం స్థానిక అంబేద్కర్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసింది. వరకూటి దావీదు, పుష్ప రాఘవమ్మ జ్ఞాపకార్థం మేరిఏసుపాదం, చంద్రశేఖర్ ల సౌజన్యంతో నోటుపుస్తకాలు పంపణీ చేసినట్లు ట్రస్ట్ చైర్మన్, ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.కార్యక్రమంలో ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి విమేరిఏసుపాదం, జిల్లా కార్యదర్శి తాడిఅంజలి, కన్నెకంటి కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీనాయక్, ఉపాధ్యాయులు రామానజాచార్యులు, లావణ్య, షబానా బేగం, సరస్వతి పాల్గొన్నారు.

## డీ-అడిక్షన్ కేంద్రాలకు క్యారామ్ బోర్డు పంపిణీ చేసిన టౌన్ ఏసీపీ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులకి కౌన్సెలింగ్‌తో పాటు ఇండోర్ క్రీడలు ఎంతో అవసరమని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో వున్న డీ–అడిక్షన్, పునరావాస కేంద్రంలో కౌన్సిలింగ్ పొందుతున్న బాధితులకు మానసిక ఉల్లాసం కోసం ప్రభుత్వం అందజేసిన క్యారామ్ బోర్డును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టౌన్ ఏసీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.మాదక ద్రవ్యాల నియంత్రణ,బాధితుల పునరావాసం కోసం రాష్ట్రప్రభుత్వం డీ–అడిక్షన్ కేంద్రాలకు క్యారామ్ బోర్డులు, ఇండోర్ గేమ్స్‌ను పంపిణీ చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు,ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, వైద్యులు, కౌన్సిలింగ్ బృందం పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మృతి కి సంతాపం

**నేలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి:** ఇల్లందు మాజీ శాసనసభ్యులు వంగా సుబ్బారావు మృతి పట్ల తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ సంతాపం ను ప్రకటించారు. శనివారం సంతాప ప్రకటనను విడుదల చేశారు. ఇల్లందు ఎమ్మెల్యే గా 1972–78 కాలంలో పని చేశారని పేర్కొన్నారు. ఆయన ఎమ్మెల్యే గా కాకుండా గీత కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో గీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పని చేసిన గొప్ప నాయుకుడు అన్నారు. ప్రజానాయకుడిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. సంతాపం ప్రకటించిన వారిలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి అనంతు సత్యనారాయణ, తుమ్మా ధనమూర్తి, తాతా హనుమంతరావు తదితరులు సంతాపం ను ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినితెలిపారు.



## పేద విద్యార్థినికి లాప్టాప్ వితరణ




**బోనకల్, జూన్ 27(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం వెంకటరమణ ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థి అయినా షేక్ ఫకీర్ కుమార్తె షహనాజ్ కి సుమారు 51 వేల రూపాయల విలువచేసే లాప్టాప్ ను శనివారం రైతు వేదిక దగ్గర విద్యార్థినికి అందజేసినారు. ఈ సందర్భంగా ఫకీర్ కుటుంబ సభ్యులు భాగం వెంకటరమణ ని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్తులు పేద విద్యార్థికి సహాయం చేసిన వెంకటరమణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాగం నాగేశ్వరరావు, మేదరమెట్ల నాగేశ్వరరావు, షేక్ రజ్జి తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత



**మధిర ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలో 1వ డివిజన్ కౌన్సిలర్ దోర్నాల శిరీష అధ్యక్షతన 1వ డివిజన్ లో ఈనెల 30వ తారీఖున చింతకాని మండలం మత్కేపల్లి గ్రామంలో జరగనున్న రైతు ఆశీర్వాద భారీ బహిరంగ సభకు జయప్రదం చేయటానికి సన్నాహక సమావేశం మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత నిర్వహించినారుఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రులు పాల్గొంటున్న ఈ భారీ బహిరంగ సభకు 1వ డివిజన్ నుంచి అధిక సంఖ్యలో రైతులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు, మహిళా సంఘాల సభ్యులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆమె కోరినారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డ్ డివిజన్ అధ్యక్షులు దోర్నాల నాగ మురళి, కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం, దోర్నాల వెంకట రవి, దోర్నాల మణిబాబు, దోర్నాల శ్రీను, కోట శ్రీను, కొత్తపల్లి రాంబాబు, సాయి, గ్రామ పెద్దలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన సర్పంచ్ టోనీ

- నిరుపేద కుటుంబానికి 10,000 వితరణ.



**కారేపల్లి, జూన్ 27, ప్రజా జ్యోతి:** సింగరేణి గ్రామంలోని నిరుపేద షాబీర్ కుటుంబం ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మేదర వీర ప్రతాప్ (టోనీ) మానవతా దృక్పథంతో స్పందించారు. తన వంతు బాధ్యతగా ఆ కుటుంబానికి రూ. పదివేలు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని నిరుపేదలు ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు తనవంతు సహాయం అందించడం నా బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం అందించాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ అందించిన ఆర్థిక సహాయానికి కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, కష్టకాలంలో అండగా నిలిచిన మేదర వీర ప్రతాప్ (టోనీ )కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల ప్రెసిడెంట్ షేక్ తాజుద్దీన్, ప్రముఖ వ్యాపారవేత్త సురేందర్ మణియర్, జకియా , డీలర్ మతిన్ , వార్డ్ మెంబర్ ఎండీ యాకుబ్ అలీ, యాకూబ్ పాషా, సిరజుద్దీన్, అఫ్సర్, రియాజ్, అజమ్, జావేద్, సికిందర్, కబీర్ మేదరి వెంకన్న, కిరణ్, ఎస్కే షఫీ, పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో ఓటర్ జాబితా పై ప్రజలకు అవగాహన

- డిప్యూటీ తాహసిల్దార్ అజ్మీర లక్ష్మణ్

**బోనకల్, జూన్ 27(ప్రజా జ్యోతి ):** జిల్లా కలెక్టర్ , మధిర అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్నింగ్ అధికారి ఆదేశానుసారం శనివారం లక్ష్మీపురం గ్రామం లో పోలింగ్ స్టేషన్ 122, 123 బూతులలో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ జాబితా పై ఓటు హక్కు కల్పించే ఉద్దేశంతో ఎన్నికల సంఘం వారు హెచ్ టు హెచ్ సర్వే ను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రస్తుత ఓటర్ జాబితా నందు చనిపోయిన వారిని, డబల్ ఓట్లు, పెళ్లి కాబడిన వారిని మాత్రమే ఎన్నికల నిబంధన ప్రకారం నోటీసులు జారీ చేసి ఓటును తొలగించ వలయునని ఓటర్లకు సంబంధిత బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కల్పించినారు. అదేవిధంగా సర్వేపారాలను అందజేశారు. సర్వే పారాలను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేసి ఒక ఫోటోతో సంబంధిత ఆధారాలతో తిరిగి సంబంధిత బిఎల్ వో లకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అజ్మీర లక్ష్మణ్, సూపర్వైజర్ ఉపేందర్ , స్థానిక గ్రామ పాలన అధికారి సుజాత, కోట నరేష్ , బంక కృష్ణ , బిఎల్వోలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య లేకుండా చేయడమే మా లక్ష్యం

- బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ
- గిరిజన కాలనీల్లో రెండు చేతిపంపులకు బోర్లు
- గ్రామపంచాయతీ – గ్రేస్ సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం
- చేతిపంపుల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ



**బోనకల్, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ, గ్రేస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరిజన కాలనీల్లో రెండు చేతిపంపుల ఏర్పాటుకు బోర్లు తవ్వించారు. ఎరుకల కాలనీ, లంబాడీ కాలనీల్లో చేతిపంపుల ఏర్పాటుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ కొండ ప్రారంభించారు. సర్పం చ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడు తూ... గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే గ్రామపంచాయతీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలోని ప్రతి కాలనీకి అవసరమైన తాగునీటి వసతులు కల్పించేందుకు నిరంతరం చర్యలు కొనసాగుతున్నాయని చెప్పా రు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సేవా సంస్థలు భాగస్వాము లు కావడం అభినందనీయమన్నారు. గ్రేస్ సేవా సంస్థ నిర్వాహకుడు ఎర్నెస్ట్ పాల్ మాట్లాడుతూ... గ్రామాల్లో మం చినీటి సమస్యను తగ్గించేందుకు సంస్థ తరఫున సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన చోట తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా గ్రామాభివృద్ధికి తోడ్పాటును కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాము, నరేష్, పాస్టర్ ఎర్నెస్ట్ పాల్, గ్రామ పెద్దలు గుగులోతు నాగేశ్వరరావు, బానోత్ రాజు నాయక్ , వా ర్డు సభ్యులు జరుపుల లావణ్య, తా ళ్ లూరి జ్యోతి, గ్రామస్తులు జరుపుల శివకృష్ణ, భూక్య శ్రీను, గుగులోతు స్వామి, బాదావత్తు గంగు, బోడ యోగి శ్రీనివా స్, భూక్య బాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ధ్వజస్థంభ పునః ప్రతిష్ట ప్రారంభోత్సవం

- ముఖ్య అతిధిగా లింగాల కమలరాజు



**చింతకాని జూన్ 27 ప్రజాజ్యోతి :** మండలం బోప్పారం గ్రామంలో జరుగుతున్నటువంటి బొడ్రాయి కార్యక్రమం, గంగమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి బోడ్డు వెంకట్రామయ్య, రైతు నాయకులు మంకెన రమేష్, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, మాజీ ఎంపీపీ పెనుగోటి రత్నాకర్, జగన్నాధపురం నాయకులు రాధ, సిలార్ సాహెబ్, రేకం వెంకటేశ్వర్లు, సర్పంచ్ షేక్ రేహంతుల్ల, సంజీవరావు, పెద్ద లింగ, చిలికేసి వెంకటేశ్వర్లు, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు మధ్యంతర ఆదేశాలను స్వాగతించిన ఎఫ్ఎల్పీసీ

- జూనియర్ అడ్వకేట్ల సంక్షేమమే లక్ష్యం
- హెల్త్ ఇన్సూరెన్స్, నెలవారీ స్టైపెండ్, కార్పస్ ఫండ్ ఏర్పాటుకు కృషి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్రంలోని జూనియర్ అడ్వకేట్ల సంక్షేమం, వృత్తి భద్రత, ఆర్థిక స్థిరత్వం కోసం సమగ్ర సంక్షేమ విధానాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ డిమాండ్ చేసింది. జూనియర్ అడ్వకేట్లకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు, నెలవారీ స్టైపెండ్, తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ కార్పస్ ఫండ్ ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరింది. ఖమ్మం నగరంలోని ద్వారకానగర్ లయన్స్ క్లబ్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జూనియర్ అడ్వకేట్ల సంక్షేమ అవగాహన కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్ చౌదరి అధ్యక్షత వహించగా, ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు సమన్వయం చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బిచ్చల తిరుమలరావు, మామిడి హనుమంతరావు, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, జేఏసీ ఛైర్మన్ యడ్లపల్లి రమేష్అడ్వకేట్స్ కో–ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు, తన్నీరు లలిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాళ్లూరి దిలీప్ చౌదరి మాట్లాడుతూ, 2019 తర్వాత బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న జూనియర్ అడ్వకేట్లందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు, ఐదేళ్లలోపు ప్రాక్టీస్ చేస్తున్న జూనియర్ అడ్వకేట్లకు నెలవారీ స్టైపెండ్, అలాగే తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ కార్పస్ ఫండ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. అడ్వకేట్ల సంక్షేమాన్ని శాశ్వతంగా బలోపేతం చేయాలంటే కార్పస్ ఫండ్ ఏర్పాటు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా W.P.(Civil) No.770/2026 – Sarika Tyagi vs. Union of India కేసులో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం జారీ చేసిన చారిత్రాత్మక మధ్యంతర ఆదేశాలను ఫెడరేషన్ హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించింది. ముఖ్యంగా యంగ్ అడ్వకేట్స్ ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫండ్, మహిళా అడ్వకేట్లకు ప్రత్యేక మౌలిక వసతులు, బార్ అసోసియేషన్లలో ప్రాథమిక సౌకర్యాల కల్పన, అడ్వకేట్ల సంక్షేమ చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై సుప్రీంకోర్టు చేసిన సూచనలు దేశవ్యాప్తంగా న్యాయవాదులకు ఎంతో మేలు చేస్తాయని అభిప్రాయపడ్డారు. మేము చాలా కాలంగా ప్రభుత్వం ముందు ఉంచుతున్న అంశాలనే నేడు సుప్రీంకోర్టు కూడా ప్రస్తావించడం ఎంతో సంతోషాన్ని కలిగించింది. అడ్వకేట్ల సంక్షేమం కోసం మా పోరాటం మరింత బలోపేతంగా కొనసాగుతుంది" అని తాళ్లూరి దిలీప్ చౌదరి తెలిపారు. సీనియర్ న్యాయవాది మామిడి హనుమంతరావు ఈ–ఫైలింగ్ విధానం, సర్టిఫికేట్ ఆఫ్ వెరిఫికేషన్ రూల్స్–2015పై సమగ్ర అవగాహన కల్పించగా, కొత్త వెంకటేశ్వరరావు అడ్వకేట్స్ కో–ఆపరేటివ్ సొసైటీ సభ్యత్వం, దాని ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు. జేఏసీ ఛైర్మన్ బిచ్చల తిరుమలరావు మాట్లాడుతూ, 2019 తర్వాత నమోదు అయిన ప్రతి జూనియర్ అడ్వకేట్‌కు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు అందే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో జూనియర్ అడ్వకేట్లు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని వారు అభినందిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. అడ్వకేట్ల సంక్షేమం, వృత్తిాభివృద్ధి, ఆర్థిక భద్రత కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.




# త్యాగమూర్తి తూము ప్రకాష్ రావు

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్
- కలకోట, రాయన్నపేట గ్రామాల్లో 43 వర్ధంతి సభలు





**బోనకల్, జూన్ 27 (ప్రజా జ్యోతి ):** పేద ప్రజల అభ్యున్నతి కోసం , బడుగు బలహీన వర్గాల బ్రతుకు బాగుకోసం , తన సరస్వాన్ని త్యాగం చేసి 43 సంవత్సరాల అవుతున్నా ఇంకా ప్రజలు ప్రకాష్ రావు ను గుర్తుంచుకొని ఆయనను ప్రతి సంవత్సరం గుర్తు చేసుకుంటున్నారంటే ఆయన కన్న ధన్యజీవి మరొకరు ఉండరని, ప్రజలకు సేవలు చేసిన త్యాగమూర్తి అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కొనియాడారు. రాయన్నపేట, కలకోటలో జరిగిన తూము ప్రకాష్ రావ్ 43 వ వర్ధంతి సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కలకోట గ్రామంలో ని తూము ప్రకాష్ స్మారక స్తూపం వద్దనున్న జెండాను సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, యంగల రాములు స్తూపం వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, రాయన్నపేట తూము ప్రకాష్ రావు భవన్లో జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పార్టీ పతకాన్ని ఆవిష్కరించారు. స్మారక స్తూపాలకు కార్యవర్గ సభ్యుల తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ... 43 సంవత్సరాలు అయిన ప్రకాష్ రావును ప్రజలు ఇంకా గుర్తు చేసుకొని ఆయన వర్ధంతి ని క్రమం తప్పకుండా, కొనసాగిస్తున్నారంటే ఆయన చేసిన మంచిపనులు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని కనుకనే ప్రకాష్ రావు దన్యజీవి అని ఆయన కొనియాడారు. ప్రస్తుతం మధిర తాలూకా లోని పల్లెలు అభివృద్ధి చెందాయంటే ఆనాడు కమ్యూనిస్టు నాయకులు చేసిన త్యాగాలేనని ఆయన కొనియాడారు. గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యంగా దళితుల అభ్యున్నతి కోసం ఎందరో కమ్యూనిస్టు నాయకులు పోరాటాలు చేశారని, ఆ పోరాటాల కోసం తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. కలకోట ,రాయన్నపేట గ్రామాల అభివృద్ధి చెందడం కోసం, ఆ గ్రామాలలోని దళితులు అభివృద్ధి బాటలో నడవడానికి సమసమాజ రాజ్యం తేవడానికి తూము ప్రకాష్ రావు అమరుడైయ్యాడు అన్నారు. కలకోట, రాయన్నపేట గ్రామాల్లో ఎస్సీ కాలనీల నిర్మాణం కోసం, దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందటం కోసం కలకోట చేపల సొసైటీని దళితులకు చెందేలా ప్రకాశరావు పోరాటం చేశారని, ఆ పోరాటంలో సఫలీకృతుడయ్యాడు అన్నారు. ప్రకాష్ రావు మరణించి నేటికి 43 సంవత్సరాలు అవుతున్న ఈ ప్రాంతాల్లోని ప్రజలు ఆయన ఇంకా గుర్తు ఆయనను పెట్టుకున్నారు అంటే ఆయన త్యాగం ఎంత గొప్పదో ప్రస్తుతం ఉన్న యువత ఆలోచన చేయాలన్నారు. ప్రస్తుత యువత చెడు దారిలు పట్టకుండా ప్రకాష్ రావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని జీవించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ, బెజవాడ రవిబాబు, ఏపూరి రవీంద్రబాబు, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, జిల్లా సమితి సభ్యురాలు బత్తినేని నీరజ , సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ప్రకాష్ రావు కుటుంబ సభ్యులు తూము రోషన్ కుమార్ సుజాత, జయప్రకాష్ తేజస్వి, సిపిఐ సీనియర్ నాయకులు మల్లపోయిన జానయ్య, బొమ్మినేని హనుమంతరావు, బొమ్మినేని నాగేశ్వరరావు, శాఖా కార్యదర్శులు ఏలూరి పూర్ణచంద్రరావు, యంగల పెద్ద రమేష్, వల్లబోయిన వీరభద్రం మరిదు ఈశ్వరమ్మ , మరీదు వెంకటేశ్వర్లు, బొమ్మినేని కొండలరావు, వెంకటేశ్వర్లు, తోటపల్లి యేసు, ఏలూరి పూర్ణ చంద్, ఆకెన పవన్, తదితరులు పాల్గొన్నారు .

# పాత్రికేయుడు రేగళ్ల శ్రీను మాతృ మూర్తికి ఘన నివాళి

- దశదినకర్మలో పాల్గొన్న బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ



**బోనకల్, జూన్ 27(ప్రజా జ్యోతి ) :** బోనకల్ మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు రేగళ్ల శ్రీనివాసరావు మాతృమూర్తి రేగళ్ల వెంకమ్మ దశదినకర్మ కార్యక్రమం శనివారం బోనకల్ గ్రామంలో వారి స్వగృహం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ హాజరై రేగళ్ల వెంకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రేగళ్ల వెంకమ్మ నిరాడంబర జీవనం, కుటుంబ విలువలు, సమాజం పట్ల చూపిన ఆదర్శప్రాయమైన జీవన విధానం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోతు నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాత్రికేయులు, బంధుమిత్రులు ఉన్నారు.

# తిర్లాపురం లో రైతులకు అవగాహన సదస్సు

- రైతు అగ్రి షోలో పాల్గొనాలని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పిలుపు



**చింతకాని జూన్ 27 ప్రజాజ్యోతి** :మండలంలోని తిర్లాపురం గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఎఈఓ) కార్తీక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ, "రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, కొత్త సాంకేతికత, నాణ్యమైన విత్తనాలు, యాంత్రీకరణ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా సాగు ఖర్చు తగ్గి దిగుబడులు పెరుగుతాయి. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వ్యవసాయంలో మరింత పురోగతి సాధించాలని" అన్నారు. ఏఈఓ కార్తీక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా జూన్ 28, 29, 30 తేదీల్లో మత్కేపల్లి ఎక్స్‌రోడ్, జగన్నాధపురం, చింతకాని మండలం వద్ద నిర్వహిస్తున్న రైతు ఆశీర్వాద సభ – రైతు అగ్రి షోలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రైతు అగ్రి షోలో 150 ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు వ్యవసాయ యాంత్రీకరణ, నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి, వ్యవసాయ యాప్‌ల వినియోగంపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రైతుల కోసం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రైతులు తప్పక పాల్గొని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,గ్రామ సెక్రెటరీ,గ్రామ ప్రజా ప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద మహాసభను విజయ వంతం చేయండి

- సర్పంచ్ ముక్కర రామకృష్ణారెడ్డి




**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** తక్కెళ్ళపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ ముక్కర రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 30 తారీకున జరగబోయే రైతు ఆశీర్వాద సభ సన్నహ సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ ఆశీర్వాద మహాసభలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అలాగే సహచర మంత్రి వర్గం చింతకాని మండలం, జగన్నాధపురం మొత్కెపల్లి క్రాస్ రోడ్ వద్ద జరిగే రైతు ఆశీర్వాద సభలో పాల్గొనున్నారు. కావున తక్కెళ్ళపాడు నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు , మరి ముఖ్యంగా డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ముక్క రామకృష్ణారెడ్డి కోరారు. ఈ సమావేశంలో భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అయిలురి వెంకటేశ్వర రెడ్డి, పి సి సి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిలూరి రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కూరపాటి రమేష్, వార్డు సభ్యులు గట్టి గుండె వెంకట్ , తలపు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కురవటి రాజేశ్వరి, కూరపాటి మరియమ్మ, తలుపుల విజయబాబు, కురవటి మార్తమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గట్టిగుండే కమలాకర్, కృష్ణా రెడ్డి ,ఐకెపి సభ్యులు గట్టి గుండె రామ్మోహన్రావు, అందుకూరి ప్రశాంతి,కురవటి శాంత కుమారి, తలుపుల కోటయ్య , ముక్కర సూర్యనారాయణ రెడ్డి,కూరపాటి బెంజిమెన్,బొగ్గుల సాంబ శివ రెడ్డి,కూరపాటి కృష్ణారావు, ముక్కర అప్పిరెడ్డి, షేక్ హాసన్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## సీఎం సభ విజయవంతానికి మొబిలైజేషన్ సమావేశం



**కల్లూరు, జూన్ 27: ప్రజా జ్యోతి** ఈ నెల 30న నిర్వహించనున్న ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శనివారం కల్లూరు మండల సమైఖ్య ఆధ్వర్యంలో రైతు వేదికలో మొబిలైజేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో అధ్యక్షత వహించే కార్యక్రమా ఏర్పాట్లు, ప్రజల భాగస్వామ్యం, శాఖల సమన్వయం పై అధికారులకు దిశానిర్దేశం చేశారు, సీఎం కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలను సమీకరించి విజయవంతం చేయాలని సంబంధిత అధికారులు సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో డిపిఎం, ఎంపీడీవో, ఏవో, ఏపీవో ,ఈసీలు, గ్రామ సెక్రటరీలు, టీఏలు, ఎఫ్ఏలు, సీసీలు, అకౌంటెంట్లు విఓఏలు, విఓ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 10 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించిన న్యాయస్థానం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 10 మంది వాహనదారులకు స్పెషల్ మొబైల్ కోర్ట్ మేజిస్ట్రేట్ బి.నాగలక్ష్మి ఒక్కొక్కరికి 10వేలు జరిమానా విధించారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు న్యాయస్థానంలో చార్జీషిట్ దఖాలు చేశారు.

## ముదిగొండ గ్రంథాలయానికి మహర్దశ


- గ్రంథాలయ స్థలాన్ని సందర్శించిన చైర్మన్ ఖాదర్ బాబా



**ముదిగొండ జూన్ 27(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండల కేంద్రంలో గ్రంధాలయానికి మహర్దశ పట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు సహకారంతో పాత గ్రంధాలయ స్థానంలో నూతన గ్రంధాలయం నిర్మాణానికి నిధులు మంజూరైయినాయి. ప్రభుత్వం నుంచి రెండు కుంటల స్థలం గ్రంధాలయానికి అందించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నూతన గ్రంధాలయం రూపొందించుకుంటుంది. ఖమ్మం జిల్లాలో పలు గ్రంధాలయాల ను సందర్శించి గ్రంధాలయాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గ్రంధాలయాలు అభివృద్ధి జరగనున్నది.ఈ సందర్భంగా ముదిగొండ గ్రంధాలయానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా శనివారం సందర్శించారు.జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగులు జే భాస్కరరావు సుమలత శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి పోలియో చుక్కలు

- బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల స్రవంతి




**బోనకల్, జూన్ 27(ప్రజా జ్యోతి):** రాష్ట్రాన్ని పోలియో రహితంగా తీర్చిదిద్దరంలో భాగంగా ఆదివారం నుంచి పోలియో కార్యక్రమం ప్రారంభించనున్నట్లు బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ వేముల స్రవంతి అన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామాలలో నిర్దేశించిన సెంటర్లలో ప్రతి గ్రామం లో ఏర్పాటు చేయబడిన బూతుల ద్వారా 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. బోనకల్ మండలంలో 29 బూత్ ల ద్వారా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం జరగనున్నదని తెలిపారు. 2669 గుర్తించిన పిల్లలకు నేటి నుంచి పోలియో చుక్కలు వేయనున్నారు. నేడు వేసుకోలేని పక్షంలో సోమవారం, మంగళవారం రోజున ప్రతి ఇంటికి తిరిగి ఆక్టివిటీలో పిల్లలను కవర్ చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు.

## న్యూ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**వేంసూరు జూన్ 27 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం చౌడవరం గ్రామంలో, లయన్స్ క్లబ్ వారి సహాయ సహకారాలతో, డాక్టర్ సురేష్ రామాల న్యూ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఉచిత మెడికల్ క్యాంప్ శనివారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి చౌడవరం గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు, తండా ప్రజలు విశేషంగా సహకరించగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందారు ఈ సందర్భంగా డాక్టర్ భీమిరెడ్డి లహరి (జనరల్ మెడిసిన్) మరియు డాక్టర్ ముదిశెట్టి ఉమేష్ నూతలకంటి పెద్ది రాజు దంత వైద్యులు గ్రామ ప్రజలకు రాబోయే వర్షాకాలంలో జ్వరాలు, దగ్గు, జలుబు, షుగర్, బీపీ, చెవి–ముక్కు–గొంతు, కళ్ళు, పళ్ళు సమస్యలు, అలాగే లివర్, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం – ఆరోగ్యాన్ని కాపాడుకుంటే ఆనందంగా జీవించవచ్చు" అని ప్రజలకు సందేశం అందించారు. క్యాంప్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పూర్తి ఉచితంగా న్యూ స్టార్ ఫౌండేషన్ ద్వారా డాక్టర్ సురేష్ రామాల పీడియాట్రిషన్ చిన్నపిల్లల వైద్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు దార కృష్ణారావు ప్రసాద్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి రవి మహిళ మూర్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలకు, లయన్స్ క్లబ్ సభ్యులకు, వైద్య బృందానికి గ్రామ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## నేడు మంత్రి పర్యటన విజయవంతం చేయండి

- మండల కాంగ్రెస్ నాయకుడు కొడాలి గోవిందరావు.



**నేలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండల కేంద్రం లో నేడు వివిధ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఆదివారం ఉదయం 10.45 గంటలకు అప్పలనర్సింహాపురం,11.15 గంటలకుకు రాజారాంపేట,11.45 గంటలకు కొరట్లగూడెం గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వస్తున్నారు.కావున నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులు,వివిధ సంఘాల చైర్మన్ లు,డైరెక్టర్ లు,సర్పంచ్ లు,వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరుకాగలరు.

## గ్రామీణ రవాణ సౌకర్యాలే లక్ష్యంగా

# రూ. 16.13 కోట్ల పనులకు శంకుస్థాపన

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కూసుమంచి మండలంలో బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు శ్రీకారం
- వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత మౌళిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం
- చిరుజల్లుల మధ్యే దుబ్బ తండా, లాల్‌సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన మంత్రి పొంగులేటి





**పాలేరు ఆర్.సి జూన్27 ప్రజా జ్యోతి** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొనే రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి, చిరుజల్లులను సైతం లెక్కచేయకుండా దుబ్బతండా, లాల్‌సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో మొత్తం రూ. 16.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో తండాలు, గ్రామాల ప్రజలు బురద రోడ్లు, ఉధృతంగా ప్రవహించే వాగుల కారణంగా పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారులు, వంతెనలు నిర్మించడం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు అత్యవసర సేవలు, విద్య, వ్యవసాయ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉంటుందని అన్నారు.వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ఆగవని స్పష్టం చేశారు. అధికారులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్దేశిత గడువు లోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.పర్యటనలో భాగంగా దుబ్బతండా గ్రామంలో జెడ్పీ రోడ్డు గైగోల్లపల్లి నుంచి దుబ్బతండా వరకు రూ. 2.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే జెడ్పీ రోడ్డు నుంచి కొత్తూరు–ఎర్రగడ్డ తండా మీదుగా దుబ్బతండా వరకు రూ. 4.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం లాల్‌సింగ్ తండా నుంచి నేరేడువాయి వరకు రూ. 2.03 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జీళ్ళ చెరువు గ్రామంలో జీళ్ళ చెరువు మీదుగా కొండాపురం నుంచి మోటాపురం వెళ్లే ప్రధాన రహదారిపై రూ. 7.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రెండు వంతెనల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్,పిడి హౌజింగ్ భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

- నేడు పోలియో ఆదివారం



**వేంసూరు జూన్ 27 ప్రజాజ్యోతి** మండలంలో ప్రతి గ్రామ పంచాయతీలోనూ ప్రతి గ్రామంలోనూ నేడు పోలియో చుక్కలు నిర్వహణ ఏర్పాటు చేశారు ప్రతి ఒక్కరూ చిన్న పిల్లలను అందరినీ పంచాయతీ ఆఫీసు వద్దకు స్కూలు వద్దకు వెళ్లి పోలియో చుక్కలు వేయించాలని అధికారులు ఆదేశించారు అప్పుడే పుట్టిన బిడ్డల నుంచి ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ కూడా పోలియో చుక్కలు వేయించాలని వైద్య అధికారులు చెప్పారు అలాగనే ఈ కార్యక్రమం కోసం ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలుచాలా కృషి చేస్తున్నారు పగడ్బందీగా ఏర్పాటు చేసిన ఈ పోలియో ఆదివారం రోజున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని నిండు జీవితానికి రెండు చుక్కలు వేసి వారి భావితరానికి వారి మంచి జీవితానికి ప్రతి ఒక్కరు దోహద పడాలని ప్రజాజ్యోతి మనసారా కోరుతుంది

## సీపీఐ నేతల అరెస్టులకు కల్లూరులో నిరసన




**కల్లూరు, జూన్ 27 : ప్రజా జ్యోతి** సీపీఐ ఎమ్మెల్యే సాంబ శివరావు తో పాటు ఇతర వామపక్ష నాయకుల అరెస్టులను ఖండిస్తూ శనివారం కల్లూరులో సీపీఐ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కల్లూరు మండలం నాయకుడు కొత్తపల్లి వెంకటనారాయణ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు బలహీన వర్గాల సమస్యలపై పోరాడుతున్న కమ్యూనిస్టు నాయకులపై ప్రభుత్వం ధమనకాండకు పాల్పడటం తగదన్నారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు మంజూరు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువుల ఆక్రమణ కాకుండా చూడండి మంత్రి తుమ్మల

- తుమ్మలను కలిసిన వేంసూరు మండల రైతులు

**వేంసూరు జూన్ 27 ప్రజాజ్యోతి** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారు ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. దమ్మపేట మండలం గండుగుల పల్లి నివాస గృహంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆక్రమణలకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. చెరువుల్లో నీళ్లు నిండితే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ముఖ్యంగా మండల కేంద్రాల్లోని చెరువులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో వేంసూరు మండల రైతులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనున్న మెగా రైతు మేళా మరియు రైతు ఆశీర్వాద సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**చింతకాని జూన్ 27 ప్రజాజ్యోతి** :మధిర నియోజకవర్గం,చింతకాని మండలం జగన్నాధపురం సి క్రాస్ రోడ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న మెగా రైతు మేళా,రైతు ఆశీర్వాద సభాస్థలి ఏర్పాట్లను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు కమిషనర్, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లతో మరియు తదితర నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా లోని రైతు సోదరులు అందరు ఈనెల 28,29,30న జరిగే మెగా రైతు మేళాను వినియోగించుకోవాలని ప్రజా ప్రభుత్వం రైతు మేళాలో 150పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారని వ్యవసాయం,ఉద్యానవనం,పశుసంవర్ధక,మత్స్య, పాల ఉత్పత్తి సేంద్రియ వ్యవసాయం,వ్యవసాయ యాంత్రీకరణ,ఆధునిక సాగు పద్ధతులు విలువ ఆధారిత ఉత్పత్తులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి విభిన్న రంగాలకు సంబంధించిన ప్రదర్శనలు రైతులకు అందుబాటులో ఉంటాయని ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు సద్వినియోగం చేసుకొని ఆధునిక,సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని పిలుపు నిచ్చిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. అదే విధంగా 30 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్,బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగా జనార్ధన్,విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్,కొట్టె రాజశేఖర్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్,చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్,మత్కేపల్లి మార్కెట్ డైరెక్టర్ బందేల నాగార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభ పనులను పరిశీలించిన మండలం కాంగ్రెస్ నాయకులు



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీశ్రీనివాస్ రెడ్డి.. ఈ నెల 30వ తేదీన మత్కేపల్లి ఎక్స్ రోడ్, జగన్నాధపురంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి బహిరంగ సభ మరియు రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను ఎర్రుపాలెం మండల నాయకులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు.. ఈ పరిశీలన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటాపురం సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు వెంకట క్రిష్ణారావు, సముద్రాల పురుషోత్తం, చొప్పకట్లపాలెం సర్పంచ్ బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ బాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, క్లస్టర్ ఇంచార్జ్ శీలం వెంకట రామిరెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు..